బుద్ధ వనంలోని మహా స్థూపం వద్ద బైక్ రైడర్లు

హైదరాబాద్ టూ బుద్ధవనం

పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నందికొండ, సెప్టెంబర్ 22 : నాగార్జున సాగర్ హిల్‌కాలనీలోని అంతర్జాతీయ పర్యాటక కేంద్రం, బౌద్ధ వారసత్వ సంపద బుద్ధవనాన్ని బైక్ రైడర్లు ఆదివారం సందర్శించారు. నిర్వాణ రైడ్ పేరుతో హైదరాబాద్‌లో 250 బైకులతో కూడిన ర్యాలీని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, బుద్ధవనం ప్రత్యేకాధికారి ప్రకాశ్‌రెడ్డి ఆదివారం ఉదయం 7 గంటలకు జెండా ఊపి ప్రారంభించారు. బైక్ రైడర్లు మధ్యాహ్నం బుద్ధవనం చేరుకున్నారు. బుద్ధవనం చుట్టూ ఉన్న అవుట్ రోడ్డులో బైకులతో ర్యాలీ నిర్వహించి, బుద్ధవనంలోని జాతకపార్కు, అవకాన బుద్ధ, మహాస్థూపం, ధ్యానమందిరం సందర్శించారు. బుద్ధవనంలోని జాతకపార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర పర్యాటక సంస్థ మార్కెటింగ్ జీఎం అంజిరెడ్డి, ట్రాన్స్‌పోర్టు జీఎం ఇబ్రహీం బైక్ రైడర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలోని చారిత్రక అంశాల ప్రాధాన్యత, విశిష్టతను అందరికీ తెలియజేయడానికి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఇటువంటి బైక్ రైడ్‌లను ప్రోత్సహిస్తున్నదన్నారు. టూరిజం ఆధ్వర్యంలో ప్రతి నెలా ఒక చారిత్రక ప్రాంతానికి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఓఎస్‌డీ సుధాన్‌రెడ్డి, బుద్ధవనం నిపుణులు ఈమని శివనాగిరెడ్డి, సహాయ శిల్పి శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో..

ఇద్దరికి కత్తిపోట్లు.. నిందితుడి అరెస్టు

అల్లాపూర్, సెప్టెంబర్ 22: వినాయక నిమజ్జనంలో పాల్గొన్న ఇద్దరిపై కత్తితో దాడి చేసిన వ్యక్తిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం.. కూకట్‌పల్లి పాత గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ప్రతి ఏడాది వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తారు. ఈసారి కూడా వినాయక మండపం ఏర్పాటు చేశారు. రెండు రోజుల కిందట నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జగత్ జ్యోతిసింగ్ చౌరబడి.. ర్యాలీలో వెళ్తున్న అవినాశ్, నవీన్ రావుపై కత్తితో దాడిచేసి కడుపులో పొడిచాడు. అక్కడున్న భక్తులు అడ్డుకొని.. గాయపడిన ఇద్దరిని స్థానిక ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేసినట్లు ఏసీపీ తెలిపారు. గాయపడిన ఇద్దరూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఏసీపీ పేర్కొన్నారు.

దేవర ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు

మాదాపూర్, సెప్టెంబర్ 22: మాదాపూర్ నోవాటెల్ హోటల్‌లో ఆదివారం దేవర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఉండటంతో అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈవెంట్‌కు జారీ చేసిన పాస్‌ల కంటే ఎక్కువ సంఖ్యలో అభిమానులు రావడంతో గందరగోళం నెలకొంది. భద్రతా పరమైన కారణాలతో నిర్వాహకులు ఈవెంట్‌ను రద్దు చేశారు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈవెంట్ రద్దు కావడంతో అక్కడికి వచ్చిన సెలబ్రెటీలు సైతం వెనుదిరిగిపోయారని పోలీసులు తెలిపారు.

సోదరికి వేధింపులు.. బావను చంపిన బామ్మర్ది

మెహిదీపట్నం, సెప్టెంబర్ 22: సోదరిని వేధించడంతో ఆగ్రహం చెందిన బామ్మర్ది కోపంతో బావను హత్య చేశాడు. ఈ ఘటన గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ కథనం ప్రకారం.. గోల్కొండ జమాలి కుంటలో నివసించే ఎండీ. సలీం(35)కు సమీపంలోని కులీకుత్బుషానగర్‌లో నివసించే మహిళతో 10 ఏండ్ల కిందట వివాహం జరిగింది. అతడు పండ్ల వ్యాపారి. ఇటీవల అతడు తరచూ భార్యను వేధించసాగాడు. దీంతో ఆమె తన సోదరుడైన షేక్ సాదిక్ (30)కు చెప్పింది. ఆదివారం రాత్రి సాదిక్ తన బావ ఇంటికి వచ్చి.. బావను కత్తితో పొడిచి, హత్య చేసి పారిపోయాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కుటుంబ గొడవల కారణంగానే ఈ హత్య జరిగిందని ఏసీపీ సయ్యద్ ఫయాజ్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో ఉన్నదని చెప్పారు.

ఎంజీబీఎస్‌లో గంజాయి ముఠా అరెస్టు

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 22: గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి సహా.. ఆ గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురిని ఆదివారం ఎంజీబీఎస్‌లో పోలీసులు అరెస్టు చేశారు. అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్‌రావు కథనం ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గంగన్న (48) మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుంచి గంజాయిని సేకరించి.. రెండేండ్లుగా రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన బ్యాగరి అనంతయ్య, బ్యాగరి నీరజ దంపతులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. ఈ గంజాయిని నీరజ చిన్న చిన్న ప్యాకెట్లలో నింపి.. కుమారులైన బ్యాగరి రవి కాంత్, బ్యాగరి శ్రీకాంత్ ద్వారా అబిడ్స్, లంగర్‌హౌజ్, అత్తాపూర్, రాజేంద్రనగర్‌లోని సన్‌సిటీ ప్రాంతాల్లో నిరుపేద వినియోగదారులకు అధిక ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. సరఫరాదారు గంగన్న ఆదివారం ఉదయం ఎంజీబీఎస్‌లో సుమారు 5 కిలోల గంజాయిని బ్యాగరి అనంతయ్య కుటుంబానికి విక్రయిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు.. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, అఫ్జల్‌గంజ్ పోలీసులు కలిసి సరఫరా దారుతో పాటు ముగ్గురు విక్రయదారులను, ఒక వినియోగదారుడిని అరెస్టు చేశారు. వారివద్ద నుంచి 5 కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్, ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

బస్సులో వివాహితపై లైంగిక దాడి..!

అల్లాపూర్, సెప్టెంబర్ 22: ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళపై క్లీనర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. ఏపీలోని సామర్లకోటకు చెందిన వివాహిత (28) ఈ నెల 18వ తేదీన కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ప్రైవేట్ ట్రావెల్ బస్సులో ఎక్కింది. బస్సు కదిలిన కొద్ది సేపటికే స్లీపర్ కోచ్‌లో ఉన్న ఆమెపై క్లీనర్ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాధితురాలు ఇంటికి వెళ్లి.. జరిగిన ఘోరాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలు కూకట్‌పల్లి వై జంక్షన్‌లో బస్సు ఎక్కడంతో కేసును కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. అయితే, లైంగిక దాడి జరిగిన సమయంలో బస్సులో ఇతర ప్రయాణికులు లేరా..! అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ నెల 18న ఆ బస్సులో ఉన్న డ్రైవర్, క్లీనర్‌ను తొలుత గుర్తిస్తామని, ఆ తర్వాతే కేసు దర్యాప్తును ముందుకు తీసుకెళ్తామని పోలీసులు తెలిపారు.

ప్రపంచ అగ్రశ్రేణి శాస్త్రవేత్తల్లో బిట్స్ పిలాని ఆచార్యుడు సాహూ

బిట్స్ పిలాని ఆచార్యుడు సాహూ

జవహర్‌నగర్, సెప్టెంబర్ 22: ప్రపంచస్థాయి అగ్రశ్రేణి శాస్త్రవేత్తల్లో బిట్స్ పిలాని క్యాంపస్‌కు చెందిన గణితశాస్త్ర ఆచార్యుడు పీకే సాహూకు ప్రత్యేక గుర్తింపు లభించింది. సంబల్‌పూర్ విశ్వవిద్యాలయం నుంచి గణితశాస్త్రలో పీహెచ్‌డీ పట్టాను పొందారు. ఈ సందర్భంగా సాహూ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024 సంవత్సరానికి గానూ ప్రపంచంలోని టాప్-2 సైంటిస్టుల్లో తాను ఉండటం ఆనందంగా ఉన్నదన్నారు. వరుసగా గత ఐదేండ్లుగా ఈ గౌరవం దక్కడం అభినందనీయమన్నారు. సహకరించిన బిట్స్ పిలాని యాజమాన్యం, తోటి అధ్యాపకులు, పీహెచ్‌డీ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

దేశ వ్యాప్తంగా ఉద్యాన పంటలకు అధిక డిమాండ్

అసోసియేట్ డీన్ ప్రశాంత్

సమావేశం అనంతరం అసోసియేట్ డీన్ ప్రశాంత్ తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, సెప్టెంబర్ 22: దేశ వ్యాప్తంగా ఉద్యాన పంటలకు అధిక డిమాండ్ ఉన్నదని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేషన్ డీన్ ప్రశాంత్ అన్నారు. పూర్వ విద్యార్థుల తొలి సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. రాష్ట్రం ఏర్పాటైన అనతి కాలంలోనే తెలంగాణ వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రాధాన్యత కల్పించారని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా కూరగాయలు, పండ్లు తదితర సాగు పెరిగి, ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కాలంలో శిక్షణ పొందిన విద్యార్థులకు చాలా భవిష్యత్ ఉన్నదని ఆయన సూచించారు. తెలంగాణలో నేలల స్వరూపం, వాతావరణ పరిస్థితులలో మామిడి నుంచి అరటి, అంజీరా, ద్రాక్ష, డ్రాగన్ ఫ్రూట్ వంటి అధిక పోషకాలు, డిమాండ్ గల పండ్ల తోటలతో పాటు, కూరగాయలు, ఆకుకూరలు, పూలు తదితర పంటల సాగు భారీగా పెరిగిందన్నారు. ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యక్ష, పరోక్షంగా మంచి డిమాండ్ ఉంటున్నదని తెలిపారు. డీన్ ఆఫ్ స్టూడెంట్స్ డా. విజయ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి సరైన లక్ష్యం నిర్దేశించుకుని.. సరైన సాధనం చేసిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని తెపారు. రాజేంద్రనగర్, మోజర్ల ఉద్యాన కళాశాలలో 2007- 2020 వరకు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రథమ సమ్మేళనం ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యాన వర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ లక్ష్మీనారాయణ, డా. పి. సైదయ్య, డా. కళాధర్ బాబు, డా. షహనాజ్, నిరోష, అశ్వినీ కుమార్, సంతోషిని, శ్రీనివాసులు, శ్రీరాములు, శాస్త్రవేత్తలు, బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నగరంలో డ్రగ్స్ పట్టివేత

ఇద్దరి అరెస్ట్.. మరో ఆరుగురిపై కేసులు నమోదు

రూ.1.62 లక్షల విలువైన 27 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 22 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.1.62 లక్షల విలువ చేసే 27 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన సుశీల్‌కుమార్ ఉపాధి కోసం నగరానికి వలసొచ్చి, చిరువ్యాపారం చేస్తూ జీవనం సాగించాడు. అయితే, వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో తిరిగి స్వరాష్ట్రానికి వెళ్లిపోయాడు. అక్కడ బెంగళూరులో డ్రగ్స్ వ్యాపారం చేసే ప్రవీణ్‌సింగ్ రాయ్‌తో పరిచయం ఏర్పడింది. దీంతో సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్న సుశీల్‌కుమార్.. బెంగళూరు వెళ్లి ప్రవీణ్‌సింగ్ వద్ద ఎండీఎంఏ డ్రగ్‌ను రూ.3,000కు గ్రాము చొప్పున కొనుగోలు చేసి, నగరంలో రెట్టింపు ధరకు విక్రయించసాగాడు. నగరంలో సుశీల్‌కుమార్ వద్ద నుంచి గ్రాముకు రూ.5,000కు చొప్పున రమేశ్, చరణ్ కొనుగోలు చేసి, స్థానికంగా విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఆబ్కారీ అధికారులు డ్రగ్స్ విక్రయిస్తున్న సుశీల్‌కుమార్, దీపక్‌ను అరెస్టు చేసి, విచారించగా.. హితేష్, షేక్ మహ్మద్, బాబీకి డ్రగ్స్ విక్రయించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మరో ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. పట్టుబడిన నిందితుల వద్ద నుంచి రూ.1.62లక్షల విలువ చేసే 27 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు.

క్యాన్సర్‌కు పూర్తి స్థాయి చికిత్స

నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

అవగాహన సదస్సులో డాక్టర్ బీరప్ప

ఖైరతాబాద్, సెప్టెంబర్ 22: క్యాన్సర్‌కు పూర్తిస్థాయి చికిత్స అందుబాటులో ఉన్నదని, భవిష్యత్తులో అన్ని వర్గాలకు చేరుతుందని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అన్నారు. వరల్డ్ సీఎంఎల్ డే సందర్భంగా నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును ఆంకాలజీ వైద్యనిపుణులు డాక్టర్ సదాశివుడుతో కలిసి ప్రారంభించారు. డాక్టర్ బీరప్ప మాట్లాడుతూ.. కుటుంబంలో ఒకరికి క్యాన్సర్ వ్యాధి వచ్చిందంటే.. ఆ కుటుంబ సభ్యులందరిపై ప్రభావం పడుతుందన్నారు. ఒక్కోసారి ఖరీదైన మందులు వాడాల్సి వస్తుందని, నిమ్స్ లాంటి దవాఖానలో ప్రభుత్వ ఆరోగ్య పథకాలతో పూర్తిగా ఉచితంగా చికిత్స అందిస్తామన్నారు. ముమ్ముందు తక్కువ ధరకే మందులు అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. ఇప్పటికే నిమ్స్‌లో క్యాన్సర్‌పై అనేక పరశోధనలు జరగాయన్నారు. ఎందరో పేదలకు ఉచితంగా చికిత్స అందించామన్నారు. సీఎంఎల్ వ్యాధి బారిన పడిన వారికి పూర్తిస్థాయి చికిత్స అందుబాటులో ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ కె. మెహర్ లక్ష్మి, డాక్టర్ సీహెచ్. రచన, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ రఘునాథ రావు తదితరులు పాల్గొన్నారు.

యూరాలజీలో విప్లవాత్మక మార్పులు: గుత్తా శ్రీనివాస్

ల్యాప్ యూరో 2024 అడ్వాన్స్‌డ్ లాపరోస్కోపిక్, రోబోటిక్ యూరాలజీ ప్రొసీజర్ కార్యక్రమంలో హాజరైన పలువురు వైద్య నిపుణులు

మాదాపూర్, సెప్టెంబర్ 22: లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జరీలతో యూరాలజీలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని యశోద హాస్పిటల్స్ సీనియర్ యూరాలజిస్ట్ , కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, డాక్టర్ గుత్తా శ్రీనివాస్ అన్నారు. మాదాపూర్ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్‌లో ఆదివారం ల్యాప్ యూరో 2024 అడ్వాన్స్‌డ్ లాపరోస్కోపిక్, రోబోటిక్ యూరాలజీ ప్రొసీజర్‌లపై అత్యాధునిక సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్, సీనియర్ యూరాలజిస్ట్ , కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, డాక్టర్ గుత్తా శ్రీనివాస్, ప్రొఫెసర్, డాక్టర్ అనంత్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుత్తా శ్రీనివాస్ మాట్లాడుతూ.. లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జరీలతో యూరాలజీలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ సదస్సులో పీడియాట్రిక్ యూరాలజీ, యూరో ఆంకాలజీ రీ కన్‌స్ట్రక్టివ్ యూరాలజీ, రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో ఆవిష్కరణలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. లాపరోస్కోపిక్ సింపుల్ నెఫ్రెక్టమీ, రెట్రో పెరిటోనియోస్కోపిక్ నెఫ్రెక్టమీ, అడ్రినలెక్టమీ, రోబోటిక్ ప్రొస్టేటెక్టమీ వంటి అనేక రకాల ప్రత్యక్ష శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. శస్త్ర చికిత్స విధానాలను మార్చడంలో, వాటిని సురక్షితంగా మరింత ప్రభావ వంతంగా చేయడంలో ఆధునిక సాంకేతికత పాత్రను ఆయన గుర్తు చేశారు. రోగులకు మరింత ఖచ్చితత్వం, మెరుగైన ఫలితాలు, మెరుగైన జీవన నాణ్యతను అందిస్తున్నామన్నారు. ల్యాప్ యూరో - 2024 వంటి సదస్సులతో నైపుణ్యం యొక్క నిరంతర అభివృద్ధికి రోజువారీ ఆచరణలో తాజా సాంకేతికతను చేర్చడానికి ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్ గన్‌పూలే, డాక్టర్ జమాల్ రిజ్వీ, డాక్టర్ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

72 అడుగుల దుర్గామాత ఎకో ఫ్రెండ్లీ విగ్రహం

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 22: ఇసామియా బజార్‌లో నిర్వహించే అతిపెద్ద ఎకో ఫ్రెండ్లీ అమ్మవారి సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా 72 అడుగుల విగ్రహాన్ని దసరా శరన్నవరాత్రుల్లో ప్రతిష్ఠించనున్నట్లు శ్రీ నవ దుర్గా నవరాత్రి ఉత్సవ సమితి చైర్మన్,తెలంగాణ గంగపుత్ర ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ చైర్మన్ గులాబ్ శ్రీనివాస్ తెలిపారు. 24 ఏండ్లుగా ఇసామియా బజార్‌లోని టెలివిజన్ గల్లీలో అత్యంత వైభవంగా నవ రాత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విగ్రహాన్ని నెల రోజుల ముందు కళాకారుడు నగేశ్ నేతృత్వంలో కోల్‌కతా నుంచి వచ్చిన 22 మంది కళాకారులు నిర్విరామంగా తయారు చేస్తారని వివరించారు. ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారి విగ్రహాన్ని చాదర్‌ఘాట్ సాయిబాబా దేవాలయం ఎదురుగా ఉన్న విక్టరీ ప్లే గ్రౌండ్‌లో శోభాయాత్ర అనంతరం నిమజ్జనం చేస్తారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కడ్తాల్, సెప్టెంబర్ 22 : మండల కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ కార్యకర్త వరికుప్పల మహేశ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వివిధ రాజకీయ, యువజన సంఘాల నాయకులు మహేశ్ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీసర్సింహారెడ్డి రూ.5వేల చొప్పున రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, సాలార్‌పూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వెంకటయ్య కుటుంబానికి రాధాకృష్ణ ట్రస్ట్ తరుపున రూ.5వేలు అందజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు భీక్యానాయక్, జగన్‌యాదవ్, వెంకటేశ్, మహేశ్, జంగయ్యయాదవ్, శ్రీనివాస్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

బస్సు ఢీకొని మహిళ ..

పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 22: అబ్దుల్లాపూర్‌మెట్‌లో జాతీయ రహదారి దాటుతూ.. బస్సు ఢీకొని ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం.. శనివారం అర్ధరాత్రి గండిమైసమ్మ ఆలయ సమీపంలో దాదాపు 45 నుంచి 50 ఏండ్ల వయసున్న ఓ మహిళ రోడ్డు దాటుతుండగా.. హైదరాబాద్ నుంచి చౌటుప్పల్ వైపు అతివేగంగా వెళ్తున్న ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ ఆ మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలిని యాచకురాలిగా భావిస్తున్నారు. 100 డయల్ ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని.. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. నిర్లక్ష్యంగా బస్సు నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

కేరళ ఆయుర్వేద పంచకర్మ

★ శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624. NT-331761

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: 12/10 సోమనాథ్ + 3 జ్యోతిర్లింగాలు 8 క్షే; 06/11 కార్తీకంలో కాశీ యాత్ర 9 నిద్రలు; 25/11 రామేశ్వరం యాత్ర 25 క్షే; 16/11 కామాఖ్య యాత్ర 7 క్షే; 10/12 సిమ్లా, మనాలి + నవదేవీలు @ 9908844377. NT-336721

OLD AGE HOME

★ వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

PLOT FOR SALE

★ నాగార్జునసాగర్ హైవే యాదాద్రి టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-333139

★ Yapral Near Durgamma Temple, 135 Sq.yds., East Face, Bore & Electricity is available. Plots Size: 30 x 41, 20 Ft. Road. Plz. Contact: 9849606836, 9100278027. NT-334809

BUILDING & CONSTRUCTION

★ కేవలం 1650/- లకే per Sft.. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజనీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు, బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును. Ph: 9398162671. NT-338756

WANTED

jobs Apply Now!

★ ఇంట్లో ఇంటిపని, వంటపని చేయుటకు ''ఆంధ్ర ఆడ వంటమనిషి'' కావలెను. మంచి జీతం + ఫ్రీ ఫుడ్ + ఫ్రీ వసతి ఇవ్వబడును. ఫోన్: 9985168764. NT-331680

WANTED

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333138

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331774-All

CATERING

★ రుచికరమైన శుచికరమైన వంటలు మా ప్రత్యేకం... మీ ఇంట్లో జరిగే శుభకార్యాలకు సౌత్ ఇండియన్, వెజ్, నాన్ వెజ్, చైనీస్ వంటలు మీకు నచ్చిన రీతిలో, మీరు మెచ్చే విధంగా క్యాటరింగ్ చేయబడును. Cont: 7981220427. NT-338755

CHANGE OF NAME

★ I, Abid Ali Meer R/o. 9-57, Gopinagar, near ALIND Factory, Seri Lingampally, Rangareddy, Hyderabad - 500019 have changed my minor son's name from Abdul Ahad to Abdul Ahad Meer for all purposes. NT-4913

★ I, Nachiket Pathki Jayanth S/o. PratibhaPathki R/o B916, Niharika Exotica, Lancho Hills Road, Khajaguda, Hyderabad, 500089 have changed my name to Nachiket Pathki. NT-37753

★ I, MADDURI VISWANADH, S/o. MADDURI SATHYANARAYANA, R/o. 8-50,Flat No. F-3, Satya Sai Nivas, Road No 1/3, Goutham Nagar, Dilsukhnagar, Gaddiannaram,PO;P&T